పూజలు చేస్తున్న భక్తులు

జైపూర్ : వేలాలలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

బెల్లంపల్లి రూరల్ : బుగ్గ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్

ఎమ్మెల్సీ దండె విఠల్‌ను సన్మానిస్తున్న సభ్యులు

దండేపల్లి : పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

హాజీపూర్ : ముల్కల్ల గోదావరి వద్ద శివలింగానికి పూజలు చేస్తున్న భక్తులు

శివోహం

- వేలాల, కత్తెర శాల, బుగ్గ ఆలయాలకు పోటెత్తిన భక్తజనం
- కిటకిటలాడిన గోదావరి, ప్రాణహిత తీరాలు
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, నాయకులు, అధికారుల ప్రత్యేక పూజలు


మంచిర్యాల ఏసీసీ : విశ్వనాథ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మంచిర్యాల ఏసీసీ, మార్చి 8 : మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా లోని శైవక్షేత్రాలన్నీ' హర... హర... శివ శంభో శంకర..శివోహం' అనే నామస్మరణలతో మార్మో గాయి. మంచిర్యాలలోని కాలేజ్‌రోడ్డు వద్ద గోదా వరి లో కాళేశ్వరం బ్యాక్ వాటర్ లేకపోవడంతో కిలోమీటర్ మేరకు వెళ్లి స్నానాలు చేశారు. కొందరు మున్సిపల్ శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక షవర్ల కింద స్నానాలు చేశారు. గౌతమేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేశారు. కిలోమీటరు దూరం లో వాహనాలను నిలిపివేయడంతో నడిచేందుకు వృద్ధులు, దివ్యాంగులు, పిల్లలు ఇబ్బంది పడ్డారు. పట్టణంలో హైటెక్ సిటీ హరిహర క్షేత్రాలయం, గౌతమినగర్‌లోని కోదండరామాలయం, పాత మంచిర్యాలలోని శివాలయం, రామ్‌నగర్‌లోని శివాలయాలు భక్తులతో రద్దీగా మారాయి. కొక్కి రాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్, మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో అల్పా హారం, పండ్లు, తాగునీరు అందజేశారు. ఏసీపీ ప్రకాశ్, సీఐ ఎస్‌పీ రవీందర్, ఎస్‌ఐలు బందో బస్తును పరిశీలించారు.

వేలాలకు పోటెత్తిన భక్తజనం

జైపూర్, మార్చి 8 : వేలాల గట్టు మల్లన్న దర్శనా నికి భక్తులు పోటెత్తారు. సమీపంలోని గోదావరి నదిలో స్నానాలు చేసి జలంతో కాలి నడకన గుట్ట పైకి తరలివచ్చి బోనాలు సమర్పించి, పట్నాలు వేసి మొక్కులు చెల్లించారు. నడక మార్గాన అక్క డక్కడ టెంట్‌లు వేసి భక్తులు కూర్చొని సేద తీరేం దుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. దాతలు తాగు నీరు, పండ్లు అందించారు. చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ఆయన కుమారుడు వంశీ, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జైపూర్ ఏసీపీ వెంకటే శ్వర్, సీఐలు బన్సిలాల్, రాజై, ఎస్‌ఐలు ఉపేం దర్, నాగరాజు భక్తులకు ఇబ్బందులు తలెత్త కుండా బందోబస్తు చర్యలు చేపట్టారు.

నేడు గుట్ట కింద జాతర...వేలాల గుట్టపైనే బోనం తీసి రాత్రి అక్కడే బస చేసి శనివారం ఉదయం గుట్ట కింద జాతరకు భక్తులు తరలిరానున్నారు. గుట్ట కింద జాతరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఈవో రమేశ్ తెలిపారు.

రామగుండం సీపీ పూజలు ..

జైపూర్ : వేలాలలో పూజలు చేస్తున్న సీపీ శ్రీనివాస్

వేలాల మల్లన్న ఆలయం బందోబస్తు రామ గుండం సీపీ శ్రీనివాస్ పరిశీలించారు. అధికారు లకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆల యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట డీసీపీ అశోక్‌కుమార్, ఏసీపీ వెంకటేశ్వర్, సీఐ బన్సిలాల్, ఎస్‌ఐ ఉపేందర్ ఉన్నారు.

ఎత్తు బంగారం సమర్పించిన ఎమ్మెల్యే...

వేలాల మల్లన్నకు ఎత్తు బంగారం(బెల్లం)ను ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సమర్పించారు. ఎమ్మెల్యే సతీమణి గడ్డం సరోజ, కుమారుడు కాంగ్రెస్ యువ నాయకుడు గడ్డం వంశీకృష్ణ, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ ఫయాజ్, ప్రధానకార్య దర్శి రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, మందమర్రి మండలం చిర్రకుంట మాజీ సర్పంచ్ ఒడ్నాల కొమురయ్య, నాయకులుపాల్గొన్నారు..

వేలాలలో మజ్జిగ పంపిణీ..అంజనీ పుత్ర సంస్థ ఆధ్వర్యంలో 5వేల మందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి, సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా బుగ్గ రాజన్న జాతర

బెల్లంపల్లిరూరల్, మార్చి 8: బెల్లంపల్లి మండలం లోని కన్నాల గ్రామంలోని శ్రీబుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూజలు చేశారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గడ్డం వంశీ, బెల్లంపల్లి మున్సిపల్ అధ్యక్షురాలు జక్కుల శ్వేత దంపతులతో పాటు బెల్లంపల్లి ఆర్డీవో హరి కృష్ణ, బెల్లంపల్లి సివిల్ జడ్జి ముఖేశ్, బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కారు కూరి రాంచందర్, చాకెపల్లి ఎంపీటీసీ ఎం. మహేందర్, కాసిపేట కాంగ్రెస్ నాయకులు రత్నం ప్రదీప్, బెల్లంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు తొంగల మల్లేశ్, చిలుముల శంకర్, పట్టణ నాయ కులు మునిమంద రమేశ్ పూజలు చేశారు. ఈవో బాపిరెడ్డి, ఆలయ చైర్మన్ మాసాడి శ్రీదేవీ శ్రీరా ములు ప్రత్యేక, శీఘ్ర దర్శనం కోసం క్యూ లైన్లను ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రాత్రి పదిన్నర గంటలకు శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. బెల్లంపల్లి మార్వాడీ యువమంచ్ సభ్యులు బాదం పాలు, పురగిరి క్షత్రియ సభ్యులు మజ్జిగ, మున్నూరు కాపుసంఘం సభ్యులు అన్న దానం, విజయసేన సభ్య లు తాగునీటి సదుపా యాన్ని కల్పించారు. తాళ్లగురిజాల పీహెచ్‌సీ, మంచిర్యాల మాక్స్‌కేర్ దవాఖాన యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు వలంటరీ సేవలందిం చారు. బెల్లంపల్లి ఏసీపీ ఏ రవికుమార్ పర్యవేక్ష ణలో బెల్లంపల్లిరూరల్ సీఐ అష్జలొద్దీన్, బెల్లంప ల్లివన్‌టౌన్, బెల్లంపల్లిటూటౌన్ సీఐలు ఎన్ దేవయ్య, రమేశ్, తాళ్లగురిజాల, భీమిని ఎస్‌ఐలు జీ నరేశ్, ప్రశాంత్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

జాతరకు ప్రత్యేక బస్సులు..బుగ్గ జాతరకు బెల్లంపల్లి నుంచి ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడిపించారు. కాంటా చౌరస్తా, పాత బస్టాండ్, కొత్తబస్టాండ్ మీదుగా బుగ్గ ఆలయం వరకు పది ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు.

ఎమ్మెల్సీ దండే విఠల్ పూజలు..

బెల్లంపల్లి మండలంలోని కన్నాల శ్రీబుగ్గ రాజరాజేశ్వర స్వామి వారిని ఎమ్మెల్సీ దండె విఠల్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ కమిటీ చైర్మన్ మాసాడి శ్రీదేవీ శ్రీరాములు, ఈవో బాపిరెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు స్వాగతం పలి కారు. అనంతరం సన్మానించారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అభినవ సం తోష్, బావండ్లపల్లి గోపి, రాజన్న, జీ వెం కటస్వామి, బీఆర్ఎస్ నాయకులు దబ్బెట రమేశ్, మురకూరి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కత్తెరశాల మల్లన్న ఆలయంలో..

చెన్నూర్ రూరల్, మార్చి 8: కత్తెరశాల గ్రామం లోని మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు. భ్రమరాం భిక మల్లికార్జున స్వామి కల్యాణోత్సవాన్ని వైభ వంగా నిర్వహించారు. చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పూజలు చేశారు. అనంతరం ఒగ్గు పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తు లకు ఆలయ ఈవో రవి ఆధ్వర్యంలో వసతులు కల్పించారు. చెన్నూర్ సీఐ రవీందర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. సాయంకాలం ప్రతి ఇంటి ముందు గండదీపం వెలిగించారు.

ముల్కల పుష్కరఘాట్‌లో భక్తుల సందడి

హాజీపూర్, మార్చి 8 : మండలంలో ముల్కల్ల గోదావరిలోని పుష్కరఘాట్‌లో పుణ్య స్నానాలను ఆచరించారు. అనంతరం సైకత లింగాలను ఏర్పాటు పూజలు చేశారు. భక్తులకు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో అల్పాహారాన్ని పంపిణీ చేశారు. భక్తులకు అధికారులు వసతులు కల్పించారు. హాజీపూర్ ఎస్‌ఐ సురేశ్ కుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మంచిర్యాల ఏసీపీ రత్నపురి ప్రకాశ్, మంచిర్యాల రూరల్ సీఐ ఆకుల అశోక్ బందోబస్తును పరిశీలించారు.

లక్షెట్టిపేటలో..

లక్షెట్టిపేట, మార్చి 8: మండలంలో గోదావరి సమీ పంలోని సాంబశివాలయం, గంగామాత గుడి, సాయిబాబా, హనుమాన్, కన్యకాపరమేశ్వరీ ఆల యాలు భక్తులతో కిక్కిరిశాయి. సుమారు 40 వేల మంది గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు మున్సిపల్ అధికారులు వెల్లడించారు. మంచి ర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, బీఆర్ఎస్ యువ నాయకుడు విజిత్‌రావు, మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పో డేటి శ్రీని వాస్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు చిన్నయ్య, పట్టణ అధ్యక్షుడు పాదంశ్రీనివాస్, కౌన్సిలర్లు, నాయకులు పూజలు చేశారు.

జన్నారంలో..

జన్నారం, మార్చి 8 : మండలంలోని రాంపూర్, తిమ్మాపూర్, తపాలాపూర్, రోటిగూడ, చింతగూడ, బాదంపెల్లి, ధర్మారం, కల మడుగు గ్రామా ల్లో గోదావరిలో భక్తులు స్నానాలు చేసి సమీప ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఎస్‌ఐ సతీశ్ బందో బస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకండా వస తులు కల్పించారు.

గూడెం, ద్వారక గోదావరి తీరాల్లో భక్తుల రద్దీ

దండేపల్లి, మార్చి 8: మండలంలో గోదావరిలో భక్తులు స్నానాలు చేసి సమీపంలోని దత్తాత్రేయ స్వామి, గంగమ్మ తల్లి ఆలయాలు, నర్సాపూర్‌లో భ్రమరాంభ మల్లికార్జునస్వామి, లక్ష్మీకాంతాపూ ర్‌లో మల్లికార్జునస్వామి, గూడెంలో మహాలింగం శివాలయం, మేదరిపేటలోని శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. గూడెం శ్రీసత్యనారాయణ ఆల యంలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ద్వారక వద్ద మహిళలు బట్టలు మార్చుకునేందుకు సౌకర్యాలు కల్పించకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, యువజన నాయకులు విజిత్‌రావు ద్వారక గోదా వరిలో స్నానాలు చేసి దత్తాత్రేయ గుడిలో పరమే శ్వరుడికి పూజలు చేశారు. సాయం త్రం అన్ని ఆల యాల్లో శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహిం చారు.

కోటపల్లిలో..

కోటపల్లి, మార్చి 8 : మండలంలో గోదావరి, ప్రాణహిత నదుల్లో స్నానాలు చేసి సమీపంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కాళేశ్వరం, కత్తరశాల, వేలాలలోని ఆలయాలకు తరలివెళ్లారు.

మందమర్రిలో..

మందమర్రి రూరల్ మార్చి 8 : మండలంలో చిర్రకుంటలోని శివ మల్లన్న ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు.

మందమర్రి పట్టణంలో..

మందమర్రి, మార్చి 8: మందమర్రి పట్టణంలోని సాయిబాబా ఆలయం, హరిహర ఆలయం, మూడవ జోన్‌లోని శివాలయం, శివ కేశవ సంజీ వాంజనేయ ఆలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు చేశారు. మందమర్రి సీఐ శశీధర్ రెడ్డి, నాయకులు ప్రత్యేక పూజలుచేశారు.

మార్కెట్‌లో భక్తులకు మజ్జిగ పంపిణీ..మార్కెట్‌లో స్నేహితుల ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్ర మాన్ని ఎస్‌ఐ రాజశేఖర్ చేతుల మీదుగా ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో జిరాక్స్ సెంటర్ యజమాని రమేశ్, భట్టి శంకర్ ఫొటో ఫ్రేమ్ వర్క్ యజమాని భట్టి దయాకర్ సింగ్, డ్రై క్లీనింగ్ యజ మాని రవికుమార్, రాజు, రమేశ్, పవన్ తదిత రులు పాల్గొన్నారు.

తాండూర్‌లో..

తాండూర్, మార్చి 8 : మండలంలోని అచ్చలా పూర్ సమీపంలోని పురాతన ఆలయం సన్యాసి మఠం వద్ద ఆలయ పూజారి గట్టు మహదేవ్ శర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఆలయ నిర్వాహక కమిటీ, గ్రామస్తులు, యువత ఆధ్వర్యంలో భక్తు లకు పులిహోర ప్రసాదం, స్వీట్లు, పండ్ల పంపిణీ, అన్నదానం చేశారు. మాదారం కోదండ రామాల యంలో ఆలయ పూజారి ముద్దు అవధూత శర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు. తాండూర్ శివా లయం, భక్త మార్కండేయ శివాలయంలో, ఐబీ కేంద్రంలోని భక్తాంజనేయ శివపంచాయతన ఆల యంలో, అచ్చలాపూర్, రేచిని శివాలయాల్లో పూజలు చేశారు. కల్యాణ మహోత్సవాన్ని వేదపం డితులు వైభవంగా నిర్వహించారు.

చెన్నూర్ పట్టణంలో..

చెన్నూర్ టౌన్, మార్చి 8 : చెన్నూర్‌లోని శివా లయం, సోమేశ్వరాలయాలకు భక్తులు తరలివచ్చి పూజలు చేశారు. గోదావరి తీరంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పారిశుధ్యపనులు చేశారు. హనుమాన్ ఆలయంలో మార్వాడీల ఆధ్వర్యంలో ఫలాహారం, కనకదుర్గా, సో మానీ బ్రదర్స్ ఆధ్వ ర్యంలో ప్రసాదం వితరణ చేశారు.

కన్నెపల్లి మండలంలో..

కన్నెపల్లి, మార్చి 8 : కన్నెపల్లి, భీమిని మండ లాల్లో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలోని సాంబ శివాలయం, భీమిని మండలంలోని జగ్గయ్యపేటలో ప్రత్యేక పూజలు, కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు.

మంచిర్యాలలో..

మంచిర్యాల అర్బన్, మార్చి 8 : మంచిర్యాల హైటెక్ సిటీ లయన్స్ ఇంటర్నేషనల్ కార్యాల యంలో మహిళలను ఘనంగా సన్మానించారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణ తీసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజే శారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నిర్వాహకురాలు అన్నపూర్ణ, అక్షర స్కూల్ ప్రిన్సిపాల్ మౌనిక, సోషల్ వర్కర్స్ బండి రమా, చంద్రకళ, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీతారాంపల్లి గోదావరినదికి పోటెత్తిన భక్తజనం

సీసీసీ నస్పూర్, మార్చి 8: నస్పూర్‌లోని సీతారాం పల్లి గోదావరినదికి భక్తులు పోటెత్తారు. స్నానాల నంతరం అక్కడే ఉన్న శివాలయంలో పూజలు చేశారు. గోదావరిలో జలాలు అడుగంటడంతో కిలోమీటరు నడిచివెళ్లాల్సి వచ్చిం ది. నది ఒడ్డున కొక్కిరాల రఘుపతిరావు ట్రస్ట్, నస్పూర్ రెడ్డి పరి వార్ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ, అల్పాహారం పంపిణీ చేశారు. సీసీసీ నస్పూర్ ఎస్‌ఐ రవికుమార్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, మున్సిపల్ చైర్మన్ సుర్మి ళ్ల వేణు, వైస్ చైర్మన్ గెల్లు రజిత, తదితరులు పాల్గొ న్నారు. కేసీఆర్ సర్కారు హయాంలో సీసీసీ కార్న ర్ నుంచి సీతారాంపల్లి గోదావరి నది వరకు రోడ్డు విస్తరణ చేయడంతో భక్తులకు ట్రాఫిక్ కష్టాలు తప్పాయి.

రామకృష్ణాపూర్‌లో..

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 8: రామకృష్ణాపూర్ మున్సిపాలిటీ పరిధిలో శ్రీకోదండ రామాలయ ప్రాంగణంలోని శివాలయం, శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయం, ఆర్కేపీ సీహెచ్‌పీ ప్రాంగణం లోని శివాలయంలో భక్తులు పూజలు చేశారు.

మందమర్రి : శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

తాండూర్: సన్యాసి మఠం వద్ద దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

చెన్నూర్ రూరల్ : కత్తెర శాలలో దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

చెన్నూర్‌లోని ఉత్తరవాహిని గోదావరి వద్ద పూజలు చేస్తున్న భక్తులు

లక్షెట్టిపేట : గోదావరిలో స్నానాలు చేస్తున్న భక్తులు

మహిళ లకు సమాన హక్కులు కల్పించాలి

హాజీపూర్, మార్చి 8 : సమాజంలో మహిళలకు సమాన హక్కులను కల్పించాలని తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం (టీఎన్జీవో) అధ్యక్షుడు గడియారం శ్రీహరి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా యువతుల నృత్యాలు ఆక ట్టుకున్నాయి. అనంతరం పలువురు మహిళా ఉద్యో గులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎ న్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్న మల్లయ్య, జిల్లా అసోషియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, మంచి ర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కెజియా రాణి, సునీత, ఉపా ధ్యక్షుడు శ్రీనివాస్, రామ్ కుమార్, తిరుపతి, ప్రభు, శ్రావణ్, యూనిట్ అధ్యక్షుడు వెంకటేశ్‌తో పాటు టీఎన్జీవో యూనియన్ సభ్యులు పద్మ, విజయలక్ష్మి, పద్మజ, సరిత, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్ గల్మిళ్ల వారి ఆధ్వర్యంలో.. శుక్రవారం బెన్‌టెక్స్ టెలర్స్ వద్ద చెప్పులు కుట్టుకుంటు జీవనం సాగిస్తున్న పురుషోత్తం పోచమ్మ, ప్రైవేట్ దవాఖా నలో ఆయాగా పని చేస్తున్న దుర్గమ్మ, ఇండ్లల్లో పని చేసుకొని సావిత్రిని సన్మానించారు. ఈ కార్యక్ర మంలో వాకర్స్ క్లబ్ సభ్యులు కుంట తిరుపతి, స్వామి, నరేడ్ల శ్రీనివాస్, ప్రకాశ్ తదితరులున్నారు.

రెడ్డి సంఘం ఆధ్వర్యంలో..

మంచిర్యాల అర్బన్, మార్చి 8 : జిల్లా రెడ్డి ఉమెన్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు గోనె మణిమాల రెడ్డి ఆధ్వర్యంలో లయన్ వీ మధుసూదన్ రెడ్డి సహకా రంతో గోదావరి రోడ్‌లో గల హరి నిలయ కన్వెన్షన్ హాలులో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వ హించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ మంచిర్యాల బ్రాంచ్ మేనేజర్ రోషన్ లాల్, రజినీరెడ్డి, చైతన్యరెడ్డి, మంగారెడ్డి, సుధారాణి రెడ్డి, పద్మా రెడ్డి, భాగ్యలక్ష్మి రెడ్డి, స్వాతి రెడ్డి, రాణి రెడ్డి, రేణుకారెడ్డి, దివ్యారెడ్డి, లీలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో..

మంచిర్యాల హైటెక్ సిటీ లయన్స్ ఇంటర్నేషనల్ కార్యాలయంలో మహిళలను ఘనంగా సన్మానిం చారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టైల రింగ్ శిక్షణ తీసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అంద జేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నిర్వాహకురాలు అన్నపూర్ణ, అక్షర స్కూల్ ప్రిన్సిపాల్ మౌనిక, సోషల్ వర్కర్స్ బండి రమా, చంద్రకళ, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో..

మంచిర్యాల ఏసీసీ, మార్చి 7 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో ఆధ్వ ర్యంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా ప్రభుత్వ దవాఖాన మహిళా సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, కోశాధికారి కే సత్యపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు చందూరి మహేందర్, మధుసూదన్ రెడ్డి, కాసర్ల శ్రీనివాస్, యెడ్ల కిషన్, సత్యనారాయణ రెడ్డి, కాసర్ల రంజిత్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

కోటపల్లి మండలంలో..

కోటపల్లి, మార్చి 8 : కోటపల్లి మండలంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆట పోటీల్లో విజేత లకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్ర మంలో స్పెషల్ ఆఫీసర్ హరిత, ఆశ్రమ పాఠశాల హెచ్ఎం లావణ్య, వార్డెన్ సుమలత, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

బురద నీటిలో పుణ్యస్నానం..

సీసీసీ నస్పూర్, మార్చి 8 : మహాశివరాత్రి సందర్భంగా నస్పూర్‌లోని సీతారాంపల్లి గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేసేందుకు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కేసీఆర్ సర్కారులో నిర్మించిన కాళే శ్వరం ప్రాజెక్ట్‌తో గోదావరి నిండుకుండను తలపించగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకం వల్ల నీరు లేక వెలవెలబోతున్నది. సీతారాంపల్లి వద్ద చిన్న నీటి పారకం ఉండగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో బురదమయంగా మారింది. తప్పనిసరి పరిస్థితుల్లో భక్తులంతా ఆ బురదనీటిలోనే స్నానాలు ఆచరించారు. కేసీఆర్ సర్కారులో పుష్కలంగా నీరుండేదని, ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు పుణ్యమాని ఇలాంటి దుస్థితి నెలకొందని ప్రజలు చర్చించుకోవడం కనిపించింది.

నాడు.. నేడు..

నాడు : సీతారాంపల్లి గోదావరి పుష్కరఘాట్ వద్ద స్నానాలు చేస్తున్న భక్తులు

నేడు : చుక్కనీరు లేక వెలవెలబోతున్న పుష్కరఘాట్

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

సింగరేణి

ఘనంగా మహిళా దినోత్సవం

శ్రీరాంపూర్ ఏరియా వర్క్‌షాప్‌లో కేక్ కట్ చేస్తున్న ఉద్యోగినులు

శ్రీరాంపూర్, మార్చి 8 : శ్రీరాంపూర్ ఏరియా గనులు, డిపార్ట్ మెంట్‌లపై శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వ హించారు. శ్రీరాంపూర్ ఆర్కే 8 డిస్పెన్సరీలో డిప్యూటీ చీఫ్ మెడి కల్ ఆఫీసర్ డాక్టర్ రమేశ్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడు కల్లో జీఎం సంజీవరెడ్డి, ఎస్‌ఓటూజీఎం పురుషోత్తంరెడ్డి పాల్గొని మహిళా సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మహిళలను జీఎం సంజీవరెడ్డి సన్మానించారు. క్రీడా పో టీల విజే తలకు బహుమతులు అందించారు. శుక్రవారం ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా అవగాహన కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డీవైజీఎం అరవిందరావు, ఏ వేంకటే శ్వర్‌రెడ్డి, ఏజీఎం మురళీధర్, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, హెల్త్ ఆఫీసర్ లోకనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..శ్రీరాంపూర్ ఏరియా వర్క్‌షాప్‌లో నిర్వహించిన వేడకల్లో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వీరబద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొమురయ్య, చంద్రమో హన్, ఏరియా చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, నాయ కులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఆర్కే 5గనిపై నిర్వహించిన వేడుకల్లో మేనేజర్ అబ్దుల్ ఖ